# గురక

-భాగవతుల కృష్ణారావు



నీలాచల్ ఎక్స్‌ప్రెస్...

సమయం రాత్రి పదకొండు గంటలు...

కంపార్ట్‌మెంట్ మూడొంతులు నిద్రలోకి జారుకుంది.

మిగిలిన పావు వంతు ప్రయాణీకులు కూడా నిద్రపోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

సరిగ్గా అదే సమయంలో కంపార్ట్‌మెంట్‌లో ఓ మూల ముగ్గురు కుర్రాళ్లు పేకాట కట్టేసి, నీలం బల్బు వెలిగించి దుప్పట్లు తీసి బెర్తు మీద పరుస్తున్నారు.

ట్రైన్ చాలా వేగంగా పోతోంది. న్యూఢిల్లీ నుంచి అలుపూ సొలుపూ లేకుండా పరిగెడుతున్నా తనకేం పట్టనట్టు గమ్యస్థానమైన పూరీ వేపు వురకలేస్తూ పరిగెడుతోంది.

అప్పుడు విన్పించిందా శబ్దం.

ఘుర్... ఘుర్... సింహగర్జనలా.

వెనువెంటనే పెళ్లికూతలా మారింది.

మళ్లీ 'ఘుర్' 'ఘుర్'...

నిద్రపట్టక దొర్లుతున్నవాళ్లు, పడుకోబోతున్న వాళ్లు అదిరిపడి శబ్దం వస్తున్న వేపు చూసేరు.

మధ్య బెర్తులో ఓ ఆసామీ బ్రహ్మాండంగా గుర్రుపెడుతున్నాడు. దాని పై బెర్తు మీద ఆసామీ దీనికి జవాబు యిస్తున్నాడు.

పది నిముషాలు చూసేక మరి ఓపిక పట్టలేక పేకాట దళంలో కుర్రాడు మధ్య బెర్తువాణ్ణి చేత్తో తట్టి లేపేడు. సంభాషణ అంతా హిందీలో నడిచింది. కానీ పాఠకుల సౌలభ్యం కోసం తెలుగులో రాస్తున్నాను.

''అయ్యా? దయచేసి కొంచెం లేస్తారా''

అదిరిపడి లేచింది మధ్య బెర్తు.

అర్థంకానట్టు చుట్టూ చూసింది.

దాదాపు పది మంది దాకా బెర్తు చుట్టూ నిలబడ్డారు.

మీద బెర్తుమీంచి యింకా గర్జనలు వినిపిస్తున్నాయి.

'నాకేమీ అర్థంకాలేద'న్న ఫీలింగ్‌తో చుట్టూ చూసింది.

'సార్' - ముందుకొచ్చి అన్నాడో యువకుడు-

మిమ్మల్ని డిస్ట్రబ్ చేసినందుకు క్షమించండి. కానీ మేం పడుకోవాలంటే మాత్రం మీరు మేలుకోక తప్పదు. అయినా అదేం గురక సార్ మీది. నీలాచల్ గర్జనల్ని అధిగమించింది. గిన్నిస్ బుక్‌లోకి ఎక్కవల్సిన రికార్డు మీది' అన్నాడు వ్యంగ్యంగా.

మధ్య బెర్తు కోపంగా చూసింది కానీ ఏంచేయలేకపోయింది. మెజార్టీ వాడి పక్షంలో వున్నారు మరి. అందరూ పళ్లికిలిస్తూ నిలబడ్డారు.

''మీద బెర్తు మీ అన్నయ్యా సారూ?'' మళ్లీ ప్రశ్నించేడు యువకుడు.

ఈగోలకి పై బెర్తు కూడా లేచింది.

విషయం అర్థమైంది కాబోలు. లేచి కిందకు దిగి బాత్‌రూం వేపు దారితీసింది.

''ఒరే ఇదే మంచి సమయం. పడుకోండ్రా. లేకపోతే జనరేటర్స్ మళ్లీ స్టార్టవుతాయి''

హడావుడిగా పక్కల మీదకి చేరారు గుంపంతా.

★★★

'ఇదీ కథ' అన్నట్టుగా మొహం పెట్టేను.

అంతా విన్న డా. వ్యాఘ్రేశ్వర్రావు అర నిముషం దాకా పకపకా నవ్వుతూ వుండిపోయాడు.

కళ్లంట నీళ్ళొచ్చాక నవ్వాపి, రివాల్వింగ్ ఛెయిర్‌లో చేరబడుతూ -

''భలే అన్నదమ్ములయ్యా'' అన్నాడు.

''అది సరే సార్! నా ప్రాబ్లెం'' గునిసాడు.

''ఆ ఇంతకీ మీ ఇంట్లో ఇంకెవరైనా గురక పెడతారా?''

''మా నాన్నగారికీ, అమ్మగారికీ ఈ అలవాటుంది సార్!'' అన్నాను.

''మీ తల్లిదండ్రులు లావుగా వుంటారా?''

''వుండేవారు సార్!''

''అంటే ఇప్పుడు లేరా?''

''ఐదేళ్లయింది సార్ పోయి''

''సారీ''

''అవునయ్యా! మీ ఆవిడేకం నీ మీద కంప్లెయింటు లేదా?''

''ఎందుకు లేద్సార్! ఆవిడ నా కన్నా ముందే నిద్ర పోతుంది. తర్వాత నా గురకకి నిద్రపట్టదన్న భయంతో.''

మళ్ళీ నవ్వాడాయన.

ఐదు నిముషాలు పోయాక సీరియస్‌గా నా వేపు చూస్తూ -

''చూడు మిస్టర్! ఇదేం పెద్ద రోగమేమీ కాదు. దీని గురించి చింత అనవసరం. అసలు గురక సౌండ్ స్లీప్‌కి సింబల్. హాయిగా నిద్రపడితే ఫ్రెష్‌గా వుంటారు. ఆరోగ్యానికి ఢోకా వుండదు. మరో ఎడ్వాంటేజీ. మన గురక శబ్దానికి దొంగలు మనింట్లో జొరపడడానికి సందేహిస్తారు ఇంట్లో కుక్కేమైనా వుందేమోనని. అదీకాక నీ గురక వల్ల నిద్రపోని వాళ్ళు మేలుకొని ఇంటికి కాపలా కాస్తారు రాత్రిళ్ళు. ఇకపోతే దీనికి ప్రత్యేకంగా చికిత్స, మందు అంటూ ఏమీ లేవు.


వెల్లకిలా పడుకోకుండా పక్కకు తిరిగి పడుకోవడం కొంతవరకూ గురక నరికడుతుంది. మరో విషయం - సన్నంగా వున్నవాళ్ళు గురక పెట్టడం అరుదు. కాబట్టి వళ్ళు తగ్గించుకునే ప్రయత్నం చెయ్యాలి. సో డోంట్‌వర్రీ ఎబౌట్ యువర్ స్నోరింగ్'' ముగించాడాయన.

''సరే సార్! వస్తాను'' అని ఫీజిచ్చి బయటపడ్డాను.

నెలా, రెణ్నెల్లు గడిచాయి. డాక్టర్ సలహాను పాటించానుగానీ నాకేమీ ఉపయోగం కనపడ లేదు. మీదుమిక్కిలి తిండి తగ్గించుకోవడం వల్ల నీరసం, ఆకలి పట్టుకున్నాయి. అసలే నాలుగు రకాలూ తినే అలవాటున్నవాణ్ణి కావడంచేత ఈ డైటింగ్, వైటింగ్ నాకు సరిపడలేదు.

మళ్ళీ డా.వ్యాఘ్రేశ్వర్రావు దగ్గరికి పరిగెట్టి నా సమస్య విన్నవించేను.

26-4-96 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక



''కళ్యాణ ఘడియ ...!''

నాకింకా కళ్యాణ ఘడియ రాలేదు. వస్తే ఆగదు కూడా! నేనూ బోనీకపూర్ పెళ్ళి చేసుకున్నట్లు వచ్చిన వార్తలు నమ్మకండి. పాపం బోనీ భార్య ఈ వార్తలు విని తెగ దిగులుపడిపోతోంది. ఆమెకు నేను మంగళసూత్రాలు బహూకరించాను ఓసారి. అలాంటిది ఆమె భర్తను ఎలా వలలో వేసుకుంటాను. బోనీ నాకు ఆత్మబంధువు. నా తండ్రి పోయినప్పుడు, తల్లి మంచాన పడ్డప్పుడు నాకు అండగా నిలిచిన ఏకైక స్నేహితుడు. అతని రుణం ఎలా తీర్చుకోగలను. కానీ ఆయనకు భార్యగా మారి మాత్రం తీర్చుకోను. అంటున్నది శ్రీదేవి.

- న్యూస్ నెట్‌వర్క్

నా గోడవంతా విని -

''చూడు బ్రదర్! నువ్వీ విషయాన్ని ఎందుకంత సీరియస్‌గా తీసుకుంటావు. గురక పెట్టడం చట్టరీత్యా నేరం కాదే. ఎవరో ఏదో అనుకుంటే మధ్య నీకెందుకు బాధ. హాయిగా ఠోంచేసి హాయిగా నిద్రపో...''

''అదికాదండి! నాకు మరో సమస్య ఎదురైంది. నేను వృత్తిరీత్యా నైట్ డ్యూటీలు చెయ్యవలసి వుంటుంది. రాత్రిళ్లు మేము అనఫీషియల్‌గా నిద్రపోతుంటాం. అయితే నా గురక వల్ల మిగిలిన స్టాఫ్ చాలా ఇబ్బంది పడుతున్నారు. కొంతమందైతే నాతో నైట్ డ్యూటీ చెయ్యం అంటున్నారు. ఇంకొందరు నీ గురకవల్ల అందరం సర్ప్రయిజ్ చెకింగులో పట్టుబడతాం అంటున్నారు. నాకైతే ఏమీ తోచకుండా వుంది. నైట్ డ్యూటీ మానే ద్దామనుకుంటే నైట్ అలవెన్సు పోతుంది. ఇదీ సమస్య'' అన్నాను.

కాస్సేపాలోచించి మెల్లిగా అన్నాడాయన -

''మనలో మాట. ఎవరితో అనకు. నాక్కూడా గురక పెట్టే దురలవాటుంది. మా ఆవిడ కోసం నేను కూడా కాటన్‌బండిల్స్ ఇంట్లో వుంచుకుంటాను: నిద్రపోయే ముందు ఆవిడ రెండు చెవుల్లో దూది పెట్టుకుని పడు కుంటుంది.''

'హతోస్మి' అనుకుంటూ అక్కణ్నుంచి బయటపడ్డాను.

★★★

నా కథంతా ఓపిగ్గా విన్నాక రామం అన్నాడు -

''ఓ పన్నెయ్యి గురూ! నాకు తెలిసిన బెస్ట్ హోమియోపాత్ ఒకడున్నాడు. వాణ్ని కన్సల్ట్ చేద్దాం''

ఇదీ చూద్దామనిపించి వాడివెంట మేకలా వెళ్లేను. అల్లావుద్దీన్ చిక్కుపడ్డ గుహలా వుందా హోమియోపతి డిస్పెన్సరీ. చుట్టూ బీరువాలు.. సీసాల్లో నల్ల ద్రవాలు... గ్లోబ్యూల్స్... టేబిల్ నిండా దుమ్ము పేరుకుపోయి వుంది. ఏవో రెండు మ్యాగజైన్లు.. హోమియోపతి బౌండు పుస్తకాలు... చిన్న చిన్న కాగితాలు, కవర్లు, లేబిల్స్ మధ్య ఏభై ఏళ్లు పైబడ్డ ముసలాయన నేడో రేపో టి.బి. శానిటోరియంకి రిఫరు చెయ్యబడ్డ టి.బి. పేషెంట్లా వున్నాడు. వదులు చొక్కా, ధోవతి కొద్దిగా మాసి వున్నాయి. నూనె సహవాసం లేక జుత్తు ఎండిపోయి కోడి వెంట్రుకల్లా నిలబడి వుండిపోయింది. కళ్ళ జోడు వొక పక్క కాడ విరిగి ముక్కు మీదికి జారిపోయి, ఏ క్షణంలోనైనా పడతాను సుమా అన్నట్టుంది.

మమ్మల్ని చూసి పళ్ళు లేని నోరు తెరిచి అర మిల్లీమీటరు బోసినవ్వు నవ్వేడాయాన.

గదిలోకి దూరగానే మాట్లాడ్డానికి శక్తిలేనట్లు చేత్తో సైగచేశాడు కూచోమని.

విరిగిపోడానికి సిద్ధంగా వున్న స్టూలు మీద భయపడుతూ నేనూ, వొక చెయ్యి కోల్పోయి రంగువెలిసిన ఇనప కుర్చీ మీద రామంగాడూ కూర్చున్నాం.

నా బాధవంతా ఆయనకి చెప్పేను. అంతా విని మెల్లిగా తన అంబుల పొదిలోంచి ప్రశ్నల బాణాన్ని గుచ్చవారంభించేడాయన.


''నీ కెప్పుడయినా బుర్ర మీద దెబ్బ తగిలిందా'' ఆయాసపడుతూ ఆగి ఆగి అడిగేడు.

''లేదన్నాను.''

''ముక్కులో ఆపరేషన్ లాంటివి జరిగాయా?''

''లేదన్నాను.''

# పాపం... సీమా బిశ్వాస్...!



మాలాసేన్ రచించిన పుస్తకం ఆధారంగా తయారయిన చిత్రం బ్యాండిట్ క్వీన్. ఈ చిత్రం ప్రారంభం నుంచీ సమస్యలను ఎదుర్కొంటూనే వుంది.

దాదాపు సంవత్సరంపాటు మన దేశంలో ఈ సినిమా విడుదలకు నోచుకోలేదు. సెన్సార్‌వాళ్ళు రకరకాల ప్రశ్నలతో, వివరణలతో... భయోత్పాతాన్ని కలిగించే సన్నివేశాలను, బూతు దృశ్యాలను కలిపి డెబ్బై సెకండ్లు కత్తెరవేశారు.

అద్వితీయమైన నటనతో ఫూలన్‌దేవిని మరిపించేలా నటించిన సీమా బిశ్వాస్ ఈ చిత్రంపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ, చిత్రంలో గుజ్జార్ వర్గాన్ని అత్యాచారాలు చేసేవర్గంగా చిత్రీకరించినందుకు, మహిళలను కించపరిచే విధంగా అసభ్య దృశ్యాలు, అశ్లీల దృశ్యాలు వున్నందుకు నిరసనగా ఓంపాల్‌సింగ్ పిటిషన్‌వేశాడు.

ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ 'బ్యాండిట్ క్వీన్' ప్రదర్శనను నిలుపుచేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

స్త్రీ, అబల కాదు, సబల అని నిరూపించడానికి దర్శకుడైన శేఖర్ కపూర్ 'వాస్తవ గాథ' అనే సాకుతో పూలన్‌దేవికి అప్పుడు జరిగిన అన్యాయాన్ని అశ్లీలంగా మలచనవసరంలేదనీ... ప్రేక్షకులు అంత అర్థంచేసుకోలేని తెలివితక్కువవాళ్ళు కాదనీ... ఇప్పుడు సర్వత్రా వినవస్తోంది.

అమితాబ్ బచ్చన్ కార్పొరేషన్ లిమిటెడ్... ఏకసభ్య డివిజన్ బెంచ్ విధించిన నిషేధాన్ని రద్దుచేయమని కోరుతూ పెట్టుకున్న అభ్యర్థనను చీఫ్ జస్టిస్ జగన్నాథరావు, జస్టిస్ ద్వాకర్ ఎం.కె. శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ త్రోసిపుచ్చింది.

మానభంగానికి గురైన మహిళ ప్రతీకారం తీర్చుకోవడం అనే చిన్న ఇతివృత్తంతో సినిమాలో ఎన్ని మానభంగ దృశ్యాలనయినా చూపించవచ్చు అనడాన్ని కోర్టు అనుమతించడం లేదు... న్యాయం అలాంటిది కాదు' అని పేర్కొనడంతో సీమా బిశ్వాస్ విచారంలో మునిగిపోయింది(ట)!

- వి. రాజశేఖర్

ప్రశ్నల బాధ నుండి ఆయన్ని తప్పించడానికిగాను నేనే నా బయోడేటా అంతా ఓ అరగంటసేపు వినిపించాను.

అంతా విన్నాక ఆయన తన ఎదురుగా వున్న ఉద్గ్రంథాలు తిరగేసి ఓ గంటసేపు పరీక్ష కోసం చదివిన విద్యార్థిలా చదివాడు.

అంతసేపూ మేం గోళ్ళు గిల్లుకుంటూ, గోడల మీద బూజుల్నీ, వెలిసిపోయిన రంగుల్నీ, విరిగిపోయిన వస్తువుల్నీ చూస్తూ కూర్చున్నాం.

గంట గడిచాక ఆయన తన సమాధిలోంచి లేచాడు. పుస్తకం మూసి, కళ్ళజోడు సర్దుకుని పక్కనే వున్న సీసాలోంచి మంచినీళ్లు తాగేడు. తర్వాత నాకేసి రెప్పార్పకుండా చూసేడు.

చెప్పొద్దూ! నాకు కొంచెం భయం వేసింది.

నా గురకకి కారణం లింఫోసార్కోమా గ్రానోసిన్ లాంటి నోరు తిరగని భయంకరమైన రోగం పేరేదో చెప్తాడుకామోసు.

ఆత్రుతగా, భయంగా ఆతని వేపే చూస్తూండి పోయాను.

చివరికి నోరు విప్పేడాయన.

ఆయాసపడ్తూ అతనన్న మాటల సారాంశం నా గురకని తగ్గించే మందు హోమియోపతిలో ప్రత్యేకంగా ఏదీ లేదని.

గట్టిగా ఊపిరి పీల్చుకున్నాను. హమ్మయ్య అనుకుని అతని ఫీజిచ్చి బయటపడ్డాం ఇద్దరమూ.

బయటికొచ్చాక అన్నాడు రామం -

''పోనీ గురూ! హిప్నాటిస్ట్ దగ్గరకెడితేనో?''

''నోర్మూయ్. ఆ భాగోతం కూడా అయింది. నన్ను హిప్నాసిస్‌లోకి పంపించాక నేను పెట్టిన గురక వల్ల మరో ఇద్దరు పేషెంట్లు పారిపోయారని వాళ్ళ ఫీజు కూడా నన్నే కట మన్నాడు.''

నవ్వబోయి నా మొహం చూసి నోరు మూసుకున్నాడు రామంగాడు.

ఆలోచనల్తోనే ఎవరి ఇళ్ళు వాళ్ళు చేరుకున్నాం.

రెండు రోజులు గడిచాయి.

నా పరధ్యానం హెచ్చయింది. ఏవేవో అవకతవక పన్లు చేస్తున్నాను. బజారుకెళ్లాక కొనవల్సింది మర్చిపోయి మళ్లీ ఇంటి కొచ్చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టమంటే స్కూలుకెళ్ళి ఫీజు కౌంటర్లో నిలబడుతున్నాను.

ఆఫీసులో సరేసరి.

కొలీగ్సందరూ రకరకాల నిక్‌నేమ్స్ తగిలించేస్తున్నారు.

'మిస్టర్ మేఘనాథ్', 'కుంభకరణ్' లాంటి బిరుదులు ఆయాచితంగా వచ్చేస్తున్నాయి.

నా మీద జోకులకు లెక్కలేదు.

మా ఆవిడ నా సంగతి బాగా గమనించింది.

ఆవాళ రాత్రి -

'సంగతి చెప్పమని' నిలదీసింది.

అంతా విన్నాక జాలిగా అంది -

''మీ గురక వల్ల ఇబ్బందేదయినా వుంటే నాకుంటుంది. నేనే ఎడ్జస్ట్ అయిపోయాక ఎవరో వూరువాళ్లు ఏదో అంటున్నారని మీరేం బాధపడక్కర్లేదు. అన్నవాళ్లని అననీయండి. గట్టిగా అంటే గాలికి, మెల్లిగా అంటే మెడకి అని వూరుకోండి. మరింక డబ్బు ఖర్చుపెట్టి ఏ డాక్టర్ల జోలికీ పోకండి. హాయిగా గుర్రుపెట్టి నిద్ర పొండి.''

నిజంగా నాకెంతో రిలీఫనిపించింది.

ఆ రాత్రి హాయిగా నిద్రపోయాను.

కానీ నా సమస్య నాదే కదా! నా గురక పబ్లిక్ డిస్టర్బెన్స్ అవకుండా ఏం చేయాలో నాకు ఎవరు సలహా ఇస్తారు. మీలో ఎవరైనా హకీములు, భిషగ్వరులు, చిట్కా వైద్యులు, హిప్నాటిస్టులు వుంటే దయచేసి నాకు సూచనలివ్వరూ! ◐